క్లుప్తంగా

శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కలెక్టర్



ఆలయ కమిటీ సభ్యులతో కలెక్టర్

గుంటూరు రూరల్: గోరంట్లలోని శ్రీ వేంకటేశ్వ రాలయంలో కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గజవల్లి వెంకటప్పా రావు, ప్రధాన కార్యదర్శి మేడా సాంబశివరావు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో, వేద మంత్రోచ్చార ణతో కలెక్టర్‌కు స్వామి దర్శనం కల్పించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు ఆతుకూరి ఆం జనేయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎలుకల మందు తిని మహిళ ఆత్మహత్యాయత్నం

సుద్దపల్లి(చేబ్రోలు): కుటుంబ సమస్యల కార ణంగా మహిళ ఎలుకల మందు తిని ఆత్మహ త్యాయత్నానికి పాల్పడిన సంఘటన చేబ్రోలు మండలం సుద్దపల్లిలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన జి. మల్లీశ్వరి కొద్ది రోజులుగా కుటుంబంలో కలతలతో సతమతమవుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం ఎలుకల మందు తిం ది. కుటుంబసభ్యులు గమనించి 108 ద్వారా తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

పాముకాటుతో యువతికి అస్వస్థత

చేబ్రోలు: పాముకాటుతో యువతి అస్వస్థతకు గురైన ఘటన చేబ్రోలు మండలం నారాకోడూ రులో బుధవారం జరిగింది. గ్రామంలోని హైస్కూలు ప్రాంతానికి చెందిన షేక్ రేష్మ ఇం టి పరిసరాల వద్ద పనులు చేసుకుంటుండగా పాము కాలుపై కరిచింది. అస్వస్థతకు గురైన ఆమెను 108 వాహనం ద్వారా గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

గుంటూరు మెడికల్: లివర్ సమస్యతో బాధప డుతున్నవారికి గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాల జిస్టు, కేర్‌వెల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ షేక్ నాగూర్‌బాషా తెలిపారు. స్థానిక గుంటూ రువారి తోట 7వ లైన్‌లోని తమ హాస్పిటల్‌లో గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో ఒక్కో రోగికి రూ. 10 వేల విలువ చేసే ఫైబ్రో స్కాన్ ద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తామని తెలి పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయో గించు కోవాలని కేర్‌వెల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ గౌస్‌బాషా తెలిపారు. వైద్య పరీ క్షలు చేయించుకునేవారు 8341713713, 9854757999 నంబర్లను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

మహారాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం

గుంటూరు ఈస్ట్: పొన్నూరు రోడ్డులోని విద్యుత్ భవన్‌లో గుంటూరు పవర్ ఎంప్లా యీస్ బుధవారం మధ్యాహ్నం మహారాష్ట్ర విద్యుత్ బోర్డు ఉద్యోగుల సమ్మెకు మద్దతు ప్రకటించారు.విద్యుత్ శాఖ ఉద్యోగాల సం ఘాలు, ఆఫీసర్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు విరామ సమయంలో నినాదాలు చేసి సం ఘీభావం తెలిపారు. మహారాష్ట్రలో అదాని కం పెనీకి ఇస్తున్న డిస్ట్రిబ్యూషన్ లైసెన్సు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షుడు వీరాంజనేయులు, రాష్ట్ర జేఏసీ నాయకులు సుభాని, పవర్ డిప్లొమో నాయకులు సుబ్బారావు, పురుషోత్తం, వరప్ర సాద్, సీఐటీయూ నాయకులు నాగబ్రహ్మాచారి, ఎస్సీ, ఎస్టీ యూనియన్ జిల్లా నాయకుడు దాసు బాబు పాల్గొన్నారు.

చెట్టు నరికినందుకు జరిమానా

నెహ్రూనగర్: నగరపాలక సంస్థ పరిధిలోని అరండల్ పేట 7/4లో 25 నుంచి 30 సంవత్స రాల వయసున్న తురాయి చెట్టును ఇంటి యజమాని బాలరాజు నగరపాలక సంస్థ అనుమతి లేకుండా తొలగించినందుకు వివ రణ ఇవ్వాలని హార్టీకల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ రామారావు నోటీసు జారీ చేశారు. వాల్టా చట్టం కింద చెట్టు తొలగించినందుకు రూ. 10000ను చలానా రూపంలో నగరపాలక సంస్థకు చెల్లిం చాలని, లేనిపక్షంలో పోలీసు కేసు నమోదు చేయించి చట్టపరమైన చర్యలు తీసుకుం టామని తెలిపారు.

14, 15 తేదీల్లో సంక్రాంతి సంబరాలు

పాత గుంటూరు: సంక్రాంతి పురస్కరించుకుని భారతీ సాంస్కృతిక సంగీత కళావేదిక ఆధ్వ ర్యంలో లక్ష్మీపురంలోని ఎల్‌వీఆర్ క్లబ్ ప్రాంగ ణంలో ఈ నెల 14, 15 తేదీల్లో సంక్రాంతి సం బరాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు మిరియాల ప్రసాదరావు బుధవారం తెలి పారు. 14న సాయంత్రం 6 గంటలకు ఆహ్వాన నాటికల్లో బహురూపి, సూత్రం నాటికల ప్రద ర్శన, అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త భాష్యం ప్రవీణ్‌కు ఎన్టీఆర్ జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం ఉంటుందని పేర్కొ న్నారు. 15న ఎన్టీఆర్, కృష్ణ, శోభన్‌బాబు నటించిన చిత్రాల్లోని మధుర గీతాల సినీ సం గీత విభావరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమ సారథి సీఎం జగన్

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య
- బజరంగ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం



శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య

పెదకాకాని: బడుగు, బలహీనవర్గాల సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య తెలిపారు. బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరం కార్యక్ర మం, సంక్షేమ సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్ని పురస్కరిం చుకుని వెనిగండ్లలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని విధంగా పార్టీలకు, వర్గాలకు అతీతంగా అర్హతే ఆధారంగా సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు.

బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజా ప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకుని సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్న బజరంగ్ వ్యవస్థాపకుడు అంబటి మురళీకృష్ణను అభినందించారు. జగన్నామ సంక్షేమ సంవత్సరంలో భాగంగా 51 గ్రామాల్లో సేవా కార్యక్రమాల్ని నిర్వహించనున్నట్లు అంబటి మురళీకృష్ణ తెలిపారు. వెనిగండ్లలో నిర్వ హించిన శిబిరంలో 1078 మందికి పరీక్షలు చేశామ ని, కళ్లజోడు అవసరమైన వారందరికీ ఉచితంగా అందజేస్తామని చెప్పారు. విద్యాజ్యోతి పేరుతో 1446 మంది విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు ఉచితం గా అందజేసినట్లు తెలిపారు. గ్రామ స్వరాజ్య స్థాప నలో కీలక భూమిక నిర్వహిస్తున్న వలంటీర్లకు అవ గాహన, పోటీ పరీక్ష నిర్వహించి బహుమతులు అం దజేశారు. పాఠశాలలోని ఉపాధ్యాయుల్ని సన్మానిం చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి వేల్పుల గ్రావణి, జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ల జ్యోతి, మాజీ సర్పంచులు కొండమడుగుల శ్రీనివాసరెడ్డి, బుల్లా ఆశీర్వాదం, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబానికీ అండగా జగనన్న

కార్పొరేటర్ శ్యామల వెంకట రమణాదేవి



పింఛన్ల పంపిణీలో పాల్గొన్న కార్పొరేటర్ తదితరులు

గుంటూరు రూరల్: ప్రతి పేద కుటుంబానికీ పెద్ద కొడుకుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మో హన్‌రెడ్డి అండగా ఉంటూ అభివృద్ధికి నిరం తరం కృషి చేస్తున్నారని 26వ డివిజన్ కార్పొరేటర్ శ్యామల వెంకట రమణాదేవి తెలిపారు. చౌడవరం లోని 187, 188, 189 సచివాలయాల పరిధిలో బుధవారం నూతనంగా మంజూరైన 115 మం దికి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబా నికీ నేడు జగనన్న పెద్దదిక్కయ్యారని తెలిపారు. ప్రతి పేద కుటుంబాన్నీ అభివృద్ధి చేసి వారికి అనేక సంక్షేమ పథకాల్ని అందజేస్తున్నారని చెప్పారు. ప్రతి అర్హులైన వారి ఇంటి ముందుకే సంక్షేమ పథకాల్ని అందజేస్తున్న ఘనత మన జగ నన్నకే దక్కిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంకిరెడ్డిపాలెం మాజీ సర్పంచ్ శ్యామల బ్రహ్మా నందరెడ్డి, వార్డు సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

హైదరాబాద్ వెళ్లి పింఛన్ పంపిణీ



హాస్పిటల్‌లో శివయ్యకు పింఛన్ ఇస్తున్న వలంటీర్ ఎస్తేరు రాణి

పెద్దివారిపాలెం(కాకుమాను): ఎండైనా, వానైనా, దూరమైనా, భారమైనా ప్రభుత్వం తమకు కేటాయించిన విధుల్ని సక్రమంగా నిర్వహిస్తూ మండలంలోని వలంటీర్లు ప్రజల నుంచి మన్ననలు పొందుతున్నారు. మండ లంలోని పెద్దివారిపాలేనికి చెందిన కారుమం చి శివయ్య, ఏనుగుల నారాయణ అనే ఇద్దరు వృద్ధులు హైదరాబాద్‌లోని స్టార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసు కున్న వలంటీర్ ఎస్తేరు రాణి బుధవారం భర్తతో అక్కడకు వెళ్లి పింఛన్ నగదును అం దజేసింది. దీంతో ఇద్దరు వృద్ధులు తాము దూరానున్న ఇక్కడ వచ్చి పింఛన్ నగదు ఇవ్వ డంతో ఎంతో సంతోషించారు.

వార్డుల్లో రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు

నగర కమిషనర్ కీర్తి చేకూరి



రోడ్డు నాణ్యతను పరిశీలిస్తున్న కమిషనర్ కీర్తి చేకూరి

నెహ్రూనగర్: నగరంలోని 57 వార్డుల్లో రూ.150 కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయ ని, అందులో డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణాలకే రూ.70 కోట్లను కేటాయించామని కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. ఆమె బుధవారం బ్రాడీపేట 1వ లైన్‌లో రూ.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు నాణ్యతను పరిశీలించారు. కొలతల్ని తనిఖీ చేసి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజల రాక పోకలకు ఇబ్బందిగా ఉన్న పలు రోడ్లతో పాటు మెరుగైన ప్రజారోగ్యం కోసం సీసీ డ్రెయిన్ల నిర్మాణా నికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. పనుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ, వేగంగా చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలి పారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు నూటికి నూరు శాతం పాటించేలా ఎమినిటీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో సిటీప్లానర్ మూర్తి, ఈఈ సుందరరామిరెడ్డి, డీఈఈ మహ్మద్ రఫీక్, ఏసీపీ బాబూరావు, టీపీఎస్ హృదయరాజు, ఏఈలు సునీల్ కుమార్, అనూష, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

కుందుల రోడ్డులోని 117 వార్డు సచివాలయాన్ని నగర కమిషనర్ కీర్తి చేకూరి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యద ర్శులంతా ఐక్యంగా ఉండి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే సచివాలయాన్ని ఆహ్లాదకరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని చెప్పారు. ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవల్ని సకాలంలో అందించడానికి కూడా సంయుక్తంగా బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రతి సచివాలయంలో తాగునీటి సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకుంటు న్నామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.


టిడ్కో ఇళ్ల తాగునీటి పైపులు దగ్ధం



కాలిపోయిన పైపులు

పొన్నూరు: పట్టణంలోని అర్బన్ లే అవుట్, టిడ్కో గృహాలకు మంచినీటిని అందించడా నికి తెచ్చిన పైపులు కాలి బూడిదయ్యాయి. నిడుబ్రోలు నుంచి అపార్టుమెంట్ వరకు దారి బారున ఉంచిన పైపులు అనూహ్యం గా మంగళవారం రాత్రి కాలిపోయాయి. ఈ ప్రమాదం కావాలని చేశారా.. లేదా ప్రమాదశాత్తు జరిగిందా ? అనేది తెలి యాల్సి ఉంది. అర్బన్ లేఅవుట్‌ను బుధవారం పరిశీలించడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి దృష్టికి విషయం వెళ్లడంతో వెంటనే పరిశీలించి, చర్యలు తీసు కోవాలని పోలీసులకు సూచించారు. రాత్రి పూట అర్బన్ లేఅవుట్, టిడ్కో గృహాల వైపు ప్రతి రోజు పెట్రోలింగ్ చేయాలని, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశిం చారు.

హెల్మెట్‌తో ప్రాణాపాయం నుంచి రక్షణ



హెల్మెట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ ఉప్పుటూరి హేమంత్, పక్కన డాక్టర్ ఉప్పుటూరి అంజిత్, డాక్టర్ మద్ది వినోద్‌కుమార్

గుంటూరు మెడికల్: రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మంది హెల్మెట్లు ధరించకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోతున్నారని న్యూరోసర్జన్ డాక్టర్ ఉప్పుటూరి హేమంత్ చెప్పారు. ద్విచక్ర వాహనం నడిపే సమ యంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ధరించడం వల్ల మెదడు, తలకు గాయాలు కాకుండా, ప్రాణాలు పోకుండా కాపాడుకోవచ్చని సూచిం చారు. కొత్తపేట ఓల్డ్ క్లబ్ రోడ్డులోని అమృత హాస్పిటల్‌లో బుధవారం వైద్య సిబ్బందికి ఆయన ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా దక్షిణ భారత దేశంలోనే అత్యధిక సంఖ్యలో రోడ్డు ప్రమా దాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇందులో ఎక్కువగా ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారేనని తెలిపారు. మార్పు మన వద్ద నుంచే ప్రారంభమవ్వాలనే మంచి ఆలోచనతో ఆస్పత్రి సిబ్బందికి ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్డియాల జిస్ట్ డాక్టర్ ఉప్పుటూరి అంజిత్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మద్ది వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి గోగినేని కనకయ్య సేవలు చిరస్మరణీయం



కనకయ్య విగ్రహం వద్ద విద్యార్థులతో రాయపాటి శ్రీనివాస్ తదితరులు

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యాభివృద్ధికి విద్వాన్ గోగినేని కనకయ్య సేవలు చిరస్మరణీయమని నాగా ర్జున ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. జేకేసీ కళాశాల రోడ్డులోని ఆర్వీఆర్ బీఈడీ కళాశాలలో బుధవారం కనకయ్య 106వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ కళాశాల ప్రాంగణంలోని కనకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం మాట్లాడుతూ విద్య అందుబాటులేని రోజుల్లోనే కనకయ్య అనేక పాఠశాలలు, కళాశాలల్ని స్థాపించి విద్యాభివృద్ధికి నడుం బిగించారని తెలి పారు. ఈ సందర్భంగా సంగీత, నృత్యం, చిత్రలే ఖన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు, జ్ఞాపికలు అంద జేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గద్దె మం గయ్య, కోశాధికారి వేమన కుప్పుస్వామి, కమిటీ ప్రత్యేక అతిథులు రాయపాటి మోహన్ సాయికృష్ణ, ప్రిన్సిపాల్ మోటూరి రవికుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధురాలికి ఆశ్రమంలో ఆశ్రయం



వృద్ధురాలిని ఆశ్రమానికి తరలిస్తున్న ట్రస్టు సభ్యులు

గుంటూరు మెడికల్: రోడ్డుపై మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఓ వృద్ధురాలిని వదిలేసి వెళ్లిపోయారు. స్థానిక సీతానగర్ మహిళా పోలీస్ గురువారం గుర్తించి గుంటూరు కోవిడ్ ఫైటర్ చారి టబుల్ ట్రస్టు వారికి సమాచారం అందించారు. తక్ష ణమే సభ్యులు స్పందించారు. అక్కడి చేరుకొని వృ ద్ధురాలి పరిస్థితిని చూసి ఆశ్రమం వారితో మాట్లాడారు. తర్వాత తమ సొంత వాహనంలో పొన్నూరులోని గోశాలస్వామి ఆశ్రమంలో చేర్పిం చారు. రోడ్లపై అనాథలుగా ఎవరైనా కనిపిస్తే తమకు సమాచారం అందిస్తే , తక్షణమే వారిని సమీపంలోని ఆశ్రమంలో చేర్పిస్తామని ట్రస్టు నిర్వా హకులు పఠాన్ అల్లాబక్షు తెలిపారు.

విద్యతోనే ఉజ్వల భవిత

ఎమ్మెల్యే మేకతోటి సుచరిత



విద్యార్థికి ట్యాబ్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే మేకతోటి సుచరిత తదితరులు

గుంటూరు రూరల్: విద్యా విధానానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి, సమూల మార్పులతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రను సృష్టించారని ఎమ్మెల్యే మేకతోటి సుచరిత పేర్కొ న్నారు. ఆమె బుధవారం 41వ డివిజన్ అడవితక్కె ళ్లపాడులోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న విద్యా విధానంలో చేపడుతున్న విప్లవాత్మకమైన మార్పులతో నేడు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొ రేట్ పాఠశాలలకు దీటుగా బోధన జరుగుతుం దని తెలిపారు. ప్రతి విద్యార్థికీ ఉజ్వల భవిష్య త్తును అందించేందుకు జగనన్న ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. బైజూస్ టెక్నాలజీని ఉచితంగా పేద విద్యార్థులకు అందజేసిన జగ నన్నకు అందరు అండగా నిలవాలని సుచరిత కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొ ద్దుపల్లి స్మిత పద్మజ, ఆర్ అండ్ బీ కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లి మేరి, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మెట్టు వెంకటప్పారెడ్డి, పత్తిపాడు మార్కెట్ యార్డు డైరెక్టర్ ముత్యాల నాగరాజు, వెంకట్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

అర్హులకు పింఛన్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం



అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు కర్లపూడి రమేష్, ఎంపీపీ పద్మలీల

పొన్నూరు: అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిం చడమే లక్ష్యంగా సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు కర్లపూడి రమేష్, ఎంపీపీ భవనం పద్మలీల పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధ వారం ఎంపీడీఓ మారుతి శేషమాంబ అధ్యక్షతన నూతన పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు వై.ఎస్. జగ న్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నేడు అమలు చేస్తున్నారని తెలిపారు. గత టీడీపీ పాలనలో రూ.1000 ఉన్న మొత్తాన్ని నేడు రూ.2750కి పెంచా రని, ఎన్నికల నాటికి రూ.3వేలు చేస్తారని చెప్పారు. ప్రతి పేదవాడికీ సీఎం వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కార్య క్రమంలో అంబటి రాఘవయ్య, సర్పంచులు, ఎం పీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు



పరీక్ష తీరును పరిశీలిస్తున్న ఎంఈఓ కెనడీ

చినలింగాయపాలెం(కాకుమాను): ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఎంఈఓ కె.ఎఫ్.కెనడీ సూచించారు. మండలంలోని చినలింగాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఏ–1 పరీక్షల్ని బుధవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞు లైన ఉపాధ్యాయులతో, విలువతో కూడిన నాణ్య మైన విద్యను బోధిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకో వాలని ఆయన సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథ కాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలసి భో జనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమం లో ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ



బ్రెయిలీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు, ఉపాధ్యాయులు

చేబ్రోలు: స్థానిక కొత్తపేట ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో బుధవారం లూయిస్ బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అవస రాలు కలిగిన బాలబాలికలకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమ తుల్ని అందజేశారు. భవిత కేంద్రం ఉపాధ్యాయుడు జి.రాజేష్ మాట్లాడుతూ అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ అని పేర్కొన్నారు. ఆయన 1825లో లిపిని ఆవిష్కరించి చరిత్ర సృష్టిం చారని చెప్పారు. గొప్ప భాషా విధానాన్ని కనుగొన్న బ్రెయిలీ కూడా అంధుడేనని తెలిపారు. అనంతరం నిర్వహించిన ర్యాలీలో హెచ్‌ఎం వినోద్ మార్క్, ఫిజియోథెరపిస్ట్ శివనాగమల్లేశ్వరరావు, ప్రత్యేక అవస రాల విద్యార్థులు, గ్రామపెద్దలు, తల్లిదండ్రులు పాల్గొ న్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు గాదె అనూరాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

30 నుంచి హిందూ కళాశాలలో సైన్స్ ఎక్స్‌పో



సైన్స్ ఎక్స్‌పో బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఆర్‌ఐవో సునీత తదితరులు

గుంటూరు ఎడ్యుకేషన్: స్థానిక హిందూ కళా శాలలో ఈనెల 30 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు నిర్వహిస్తున్న సైన్స్ ఎక్స్‌పోలో నగరంలోని హైస్కూళ్లతో పాటు, జూనియర్ కళాశాలలు భాగ స్వాములు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ పీఎం ప్రసాద్ కోరారు. సాంబశివపేటలోని ఇంటర్మీడి యెట్ బోర్డు ప్రాంతీయ కార్యాలయంలో బుధ వారం ఆర్‌ఐవో జి. సునీత సైన్స్ ఎక్స్‌పో బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ హిందూ కళాశాల విద్యా ర్థులు రూపొందించిన ప్రాజెక్టులతో ఏర్పాటు చేస్తున్న ప్రదర్శనలో ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థుల ప్రాజెక్టులను సైతం ప్రదర్శించే అవకాశాన్ని కల్పి స్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యాసంస్థల యాజమాన్యాలు హిందూ కళాశాలలో సంప్రదిం చాలని సూచించారు. ఆర్‌ఐవో సునీత మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తి, సృజ నాత్మక నైపుణ్యాలను వెలికితీయడంలో ఎక్స్‌పోలు దోహదం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కళా శాల వైస్ ప్రిన్సిపాల్ కేవీఎస్ దుర్గాప్రసాద్, ఐక్యూ ఏసీ సమన్వయకర్త డాక్టర్ పి.వేణుగోపాల్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి పీవీ రాము, కన్వీనర్ డాక్టర్ ఎం .మాధవి పాల్గొన్నారు.

భావ ప్రకటన స్వేచ్ఛ హక్కును కాపాడాలి



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నెహ్రూనగర్: రాజ్యాంగంలో పొందుపరిచిన భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలని అంబేద్కర్ జాషువా పూలే పెరియార్ నటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బి.విల్సన్ డిమాండ్ చేశారు. లాడ్జి సెంటర్‌లోని అంబే ద్కర్ విగ్రహం వద్ద బుధవారం దళిత బహుజన మేధావి బైరి నరేష్‌కు మద్దతుగా దళిత, బహుజన పాత్రికేయ హేతువాద సంఘాలు నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా విల్సన్ మాట్లాడుతూ దళిత బహుజన మేధావి, హేతువాది బైరి నరేష్ అయ్యప్ప జన్మ వృత్తాంతాన్ని వివరించినందుకు కొంతమంది హిందూ మతోన్మాదులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసు కొని ఆయనపై దాడి చేయడం దారుణమని తెలిపారు. అక్రమ కేసు బనాయించి అరెస్టు చేయించడాన్ని తీవ్రం గా ఖండించారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల్ని ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన కోరారు. కార్యక్ర మంలో కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బి.విజయభాస్కరరావు, సీనియర్ జర్న లిస్టు మామిడి ప్రకాష్, అంబేద్కర్ యూత్ ఆర్గనై జేషన్ జిల్లా అధ్యక్షుడు సముద్రాల కోటేశ్వరరావు, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయ కుడు గనిరాజు, బహు జన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి జి భగత్ సిం గ్, ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక నాయకులు తిప్పా బత్తుల గోవిందు పాల్గొన్నారు.

ఉయ్యూరు ట్రస్ట్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి



నెహ్రూనగర్: గుంటూరులో ఉయ్యూరు ట్రస్ట్ నిర్వహించిన చీరలు, కానుకల పంపిణీలో జరిగిన తొక్కిసలాటలో అసువులు బాసిన బహుజన కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికీ కోటి రూపాయలు అందజేయడంతో పాటు గాయపడిన వారికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గురు మహిళల మృతికి కారణమైన నిర్వా హకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైకోర్టు న్యాయ మూర్తి చేత న్యాయ విచారణ చేయించి బాధ్యుల్ని శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జూపూడి శ్రీనివాసరావు, గంటా ప్రభుదాసు, నాగేశ్వరరావు, పొగర్ల ప్రకాష్, బత్తుల వీరస్వామి పాల్గొన్నారు.